వైఎస్సార్‌సీపీ పాలనలో బీసీలకు సముచిత స్థానం



జమ్మలమడుగు రూరల్ : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీసీ నాయకుడు చంద్రమౌళి

జమ్మలమడుగు రూరల్ : వైఎస్సార్‌సీపీ పాలనలో బీసీలకు సముచిత స్థానం కల్పించినట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బడిగించల చంద్రమౌళి పేర్కొన్నారు. శనివారం జమ్మలమడుగు పట్టణంలోని నెహ్రూనగర్‌లో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల వారికి న్యాయం చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగనన్నతోనే సాధ్యం అవుతుందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డిలను 'ఫ్యాన్' గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సుంకన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి

జమ్మలమడుగు : ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని డాక్టర్ అగస్టీన్ రాజు కోరారు. పట్టణంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు వాగ్దానాలు నమ్మవద్దు



మాట్లాడుతున్న ఎంపీపీ చేరెడ్డి సావిత్రి

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు నాయుడు అమలు సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని, ప్రజలు నమ్మవద్దని మైలవరం ఎంపీపీ చేరెడ్డి సావిత్రి అన్నారు. శనివారం తాడిపత్రి రహదారిలో ఉన్న ఆమె స్వగృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జమ్మలమడుగు నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి తాను చేసిన అభివృద్ధి చూసి ఆదరించండి అని చెప్పడం సిగ్గుచేటన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గంపై ఉన్న ప్రేమతో అత్యధిక నిధులు ఇవ్వడంతోనే అభివృద్ధి పనులు జరిగాయి తప్ప, ఆదినారాయణరెడ్డి చేసిందేమీలేదన్నారు. తెలుగుదేశం హయాంలో 3 ఏళ్లపాటు మంత్రిగా ఉన్న ఆదినారాయణరెడ్డి నియోజకవర్గానికి ఏమి చేశాడని ప్రశ్నించారు. మండల సీనియర్ నాయకుడు చేరెడ్డి చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డిలను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

చేనేతలందరూ జగనన్నకు మద్దతివ్వాలి



పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి

ప్రొద్దుటూరు : చేనేతలందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి తెలిపారు. శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డిని గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వాలు మగ్గం నేసే చేనేత కార్మికులకు సరైన ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. జగనన్న ప్రభుత్వం మాత్రమే వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం అమలు చేసి ఏటా రూ.24 వేలు చెల్లిస్తోందన్నారు. పద్మశాలి, దేవాంగ, తొగట కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రాజకీయ ప్రాధాన్యత కల్పించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో డైరెక్టర్లు ఉన్నారన్నారు. చేనేత కార్మికులందరూ వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు.

15న వెల్లాలలో తలనీలాల వేలం

రాజుపాళెం : వెల్లాలలోని శ్రీచెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వరస్వాముల ఆలయాలకు సంబంధించిన తలనీలాల వేలంపాట ఈ నెల 15న నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెల్లాల ఆలయంలో ఉదయం 10 గంటలకు జరగనుందని వారు పేర్కొన్నారు. ఈ వేలంపాటలో పాల్గొనే ప్రతి పాటాదారుడు రూ.లక్ష ధరావత్తు చెల్లించాలని, పాట దక్కించుకున్న పాటాదారుడు ఏడాది పాటు తల నీలాలు (తల వెంట్రుకలు) పోగు చేసుకోవచ్చునని తెలిపారు. దేవస్థానానికి బాకీ ఉన్నవారు, తగాదాలు ఉన్నవారంతా పాటలో పాల్గొన వద్దని సూచించారు.

కామనూరు ప్రజలకు ఇంకా స్వాతంత్య్రం రాలేదు

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



ప్రొద్దుటూరు : కామనూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి నివసిస్తున్న కామనూరు ప్రజలకు ఇంకా స్వాతంత్య్రం రాలేదని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని కామనూరు గ్రామంలో ఆయన శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్య్రం వచ్చి 75 ఏళ్లు అయినా ఇంత వరకు కామనూరు వాసులు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునే పరిస్థితి లేదని తెలిపారు. దేశ సైనికులు, మహాత్మా గాంధీ గురించి, నిత్యం వేదాలు వల్లించే వరద తమ గ్రామస్తులకు ఎందుకు ఓటు హక్కు కల్పించడం లేదన్నారు. బయటికి మాత్రమే ఆయన వేదాలు వల్లిస్తుంటాడని, తన వరకు వస్తే మరొక ధర్మాన్ని పాటించడం జరుగుతుందన్నారు. పంచాయతీ, సాధారణ ఎన్నికల్లో ఎప్పుడైనా ఆయన ప్రజలకు ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఇవ్వడం లేదన్నారు. కామనూరు గ్రామ పంచాయతీ ప్రజలు ఇప్పటికైనా.. పైకి మాత్రమే కనిపించే పెద్దాయన నిజస్వరూపాన్ని గమనించాలని కోరారు. ఎమ్మెల్యే రాచమల్లు వెంట వైఎస్సార్‌సీపీ నాయకులు రామవరదరాజులరెడ్డి, బాల వరదరాజులరెడ్డితోపాటు స్థానికులు పాల్గొన్నారు.

వరద సోదరుడు పోలీసులతో వాగ్వాదం

టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి సోదరుడు రాఘవరెడ్డి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి గ్రామంలోకి వస్తున్నాడని తెలుసుకుని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. రాచమల్లు వస్తుంటే ఇంత భద్రత ఎందుకు కల్పిస్తున్నారన్నారు. చెన్నమరాజుపల్లెకు వెళ్లినప్పుడు వరదను గ్రామస్తులు దూషించినా ఎందుకు పట్టించుకోలేదన్నారు.

వ్యాపారులంతా వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలి

వ్యాపార వర్గాలన్నీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. ఆయన ప్రొద్దుటూరులోని బంగారు దుకాణాలకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. వ్యాపారులంతా ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఏ సమస్య వచ్చినా తాను అనేక మార్లు అండగా నిలిచానని తెలిపారు. అదే సహకారాన్ని తనకు అందించాలని కోరారు. నియోజకవర్గాన్ని ప్రశాంతంగా ఉంచేందుకు నిత్యం కృషి చేస్తున్నానన్నారు. ఈ సందర్భంగా పలువురు వ్యాపారులు ఎమ్మెల్యే రాచమల్లును సత్కరించారు. కార్యక్రమంలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు టంగుటూరు మారుతిప్రసాద్, చిప్పగిరి ప్రసాద్, నగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి, ఆంజనేయస్వామి ఆలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ, సగళ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓట్లేయండి

ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిలను గెలిపించాలని రాచమల్లు రాఘవేంద్రారెడ్డి కోరారు. ఆయన స్థానిక 24వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ.. జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని తెలిపారు. ముస్లిం మైనారిటీలపై ఉన్న అభిమానంతో జగనన్న బీజేపీతో కలవలేదని అన్నారు. ప్రచారంలో వార్డు కౌన్సిలర్ కమాల్, వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్షావలి, షబ్బీర్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి

రాజుపాళెం : ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివప్రసాదరెడ్డిలను గెలిపించాలని సర్పంచ్ పోలా వరలక్ష్మి వెంకటరెడ్డి కోరారు. మండలంలోని గాదెగూడూరు గ్రామంలో ఆమె ఇంటింటా కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎర్రి రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు : ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న రాచమల్లు రాఘవేంద్రారెడ్డి



రాజుపాళెం : గాదెగూడూరులో ప్రచారం చేస్తున్న సర్పంచ్ పోలా వరలక్ష్మి

ప్రశాంత పోలింగ్‌కు సహకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ వెంకట్రామిరెడ్డి

జమ్మలమడుగు : పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని అడిషనల్ ఎస్పీ వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక డీఎస్పీ బంగ్లా ఆవరణలో డీఎస్పీ యశ్వంత్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి గ్రామాల్లో పల్లె నిద్ర పేరుతో ఫ్యాక్షన్, సమస్యాత్మక గ్రామాల్లో పర్యటించి ప్రజలను చైతన్య పరిచినట్లు తెలిపారు. గ్రామాల్లో ఉన్న రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ తదితరులపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 315 కేంద్రాలలో సోమవారం నిర్వహించే పోలింగ్‌కు పోలీసు బలగాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. 120 వరకు సమస్యాత్మక గ్రామాలలో కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులు, ఇద్దరు డీఎస్పీలు, సీఐలు, 25 మంది ఎస్ఐలు విధులు నిర్వహిస్తారన్నారు. ఏమైనా గొడవలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డీఎస్పీ యశ్వంత్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 144 సెక్షన్ విధించినట్లు పేర్కొన్నారు. ప్రజలు నలుగురి కంటే ఎక్కువ మంది గూమికూడదన్నారు. కార్యక్రమంలో ట్రైనీ డీఎస్పీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే నా అజెండా

- తాగు, సాగు నీటికి కొరత లేకుండా చూడటమే నా లక్ష్యం
- ఇవే నా చివరి ఎన్నికలు
- ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

సాక్షి ఇంటర్వ్యూ


మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

మైదుకూరు: ప్రజల అభివృద్ధే నా అజెండా. వ్యవసాయ ఆధారితమైన నియోజకవర్గంలో తాగు, సాగు నీటికి కొరత లేకుండా చూడటమే నా లక్ష్యం. మైదుకూరు మున్సిపాలిటీతో పాటు ఐదు మండలాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తానంటున్నారు మైదుకూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి. ఆయన సాక్షితో పంచుకున్న మనోభావాలు.

సాక్షి : మీ రాజకీయరంగ ప్రవేశం ఎలా ప్రారంభమైంది ?

ఎమ్మెల్యే : మాది రాజకీయ కుటుంబం. మా పెద్దనాన్న శెట్టిపల్లె పెద్దనాగిరెడ్డి మైదుకూరు ఎమ్మెల్యేగా పనిచేశారు. మా తండ్రి శెట్టిపల్లె చిన్న నాగిరెడ్డి మైదుకూరు ఎమ్మెల్యేగా పోటీ చేశారు. నేను 1970లో రాజకీయాల్లోకి వచ్చాను. 1981లో సమితి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాను. 1985లో తొలిసారి మైదుకూరు ఎమ్మెల్యేగా గెలిచాను.

?: మైదుకూరులో రాజకీయ పరిస్థితులపై ప్రజల మనోగతం ఎలా ఉంది

■ నేను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటాను. వ్యాపారాలు చేస్తూ.. ఎప్పుడో ఒక సారి ప్రజల వద్దకు వచ్చే వాడిని కాదు. ఈ విషయం నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసు. ప్రజల్లో తిరుగుతూ వారి సమస్యలను పట్టించుకుంటాను కాబట్టే.. ప్రజాభిమానాన్ని పొందుతున్నాను.

?: ఈ ఎన్నికల్లో మీ విజయావకాశాలు ఎలా ఉన్నాయి

■ మైదుకూరు నుంచి నూటికి నూరుపాళ్లు గెలిచేది నేనే. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధితో పాటు నేను నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్నాను. అందువల్ల ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలవబోతున్నాను.

?: మైదుకూరు ఓటర్లు ఎలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా కోరుకుంటున్నారు

■ మైదుకూరు ప్రజలు ఎల్లప్పుడు తమకు అందుబాటులో ఉండి, సమస్యలపై స్పందించే వారినే కోరుకుంటారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో మేలు చేస్తున్నా.. నేను ఒక్కో గ్రామాన్ని కనీసం పది సార్లు సందర్శించాను. నియోజకవర్గం ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటాను. శాంతిభద్రతలను కొనసాగిస్తూ అభివృద్ధి చేసే వారినే ప్రజలు కోరుకుంటారు.

?: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రెండోసారి ఏర్పడితే మైదుకూరును ఏ విధంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నారు

■ మైదుకూరు నియోజకవర్గం వ్యవసాయంపై ఆధారపడి ఉంది. రైతులకు సాగునీటికి ఇబ్బంది లేకుండా చూడటమే నా విధి. వైఎస్ జగన్ రెండోసారి సీఎం కాగానే రోజోలి పనులను పూర్తి చేయించి రైతులకు సాగునీటిని అందిస్తా. మైదుకూరు మున్సిపాలిటీలో ఇంటింటికి కొళాయి ఏర్పాటు చేసి మంచి నీటిని అందించే పథకాన్ని పూర్తి చేయిస్తా. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీల భవనాలను నిర్మిస్తా. మైదుకూరులో 100 పడకల ఏరియా ఆస్పత్రి నిర్మాణాన్ని చేపడుతా. పార్కులు, ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తా.

?: ప్రచారంలో ప్రజల నుంచి అందుతున్న స్పందన ఎలా ఉంది

■ నియోజకవర్గంలో ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రూ.1,865 కోట్లు ఖర్చు చేశాం. నియోజకవర్గంలో ఇల్లు లేని పేదలకు 7,540 పక్కా ఇళ్లు కట్టిస్తున్నాం. ఇప్పటికే అవి 75 శాతం పూర్తయి జిల్లాలో ప్రథమ స్థానంలో ఉన్నాం. ఈ ఐదేళ్ల ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. మీకు ఎప్పటికీ అండగా ఉంటామని వారు అన్నప్పుడు నాకెంతో తృప్తి కలిగింది.

ప్రశ్న : నియోజకవర్గ ప్రజలకు మీ అభ్యర్థన ఏమిటి ?

■ ఇవే నా చివరి ఎన్నికలు. మీరు 1985 నుంచి ఇప్పటి వరకు నాకు అండగా నిలబడ్డారు. మీ అభిమానమే ఇప్పటిదాకా నన్ను నడిపించినందుకు కృతజ్ఞతలు. మా కుటుంబమంతా మీకు అండగా నిలిచింది. ఇన్నేళ్ల నా రాజకీయ జీవితంలో నియోజకవర్గ అభివృద్ధికి నా శక్తివంచన లేకుండా కృషి చేశాను. తెలుగుగంగ ఎస్‌ఆర్‌–1, ఎస్‌ఆర్‌–2 రిజర్వాయర్ల ఏర్పాటు, కేసీ కాలువకు రెండు పంటలకు నీరు అందించడం, మైదుకూరు ఆస్పత్రిని వంద పడకలుగా స్థాయిని పెంచేందుకు కృషి చేశాను. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌కేబీలు, హెల్త్ క్లినిక్‌లు, జగనన్న కాలనీలు నిర్మించాం. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేశాం. మీ కోసం శ్రమించేందుకు సిద్ధంగా ఉన్నాం. వైఎస్ జగన్ పోటీ చేసే అవకాశం నాకు కల్పించారు. గెలిచిన తర్వాత సముచిత స్థానం కూడా కల్పిస్తామన్నారు. మీ అభిమానం మరో మారు నాపై చూపించి ఓటు వేసి నాకు అండగా నిలబడాలని అభ్యర్థిస్తున్నాను.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరికలు


బి.కోడూరు : వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో నల్లేరు విశ్వనాథరెడ్డి


వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఆదిత్యారెడ్డి

బి.కోడూరు : వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బసిరెడ్డి దుగ్గిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ఆనంవారిపల్లె గ్రామానికి చెందిన గోపవరం పెద్దవెంకట సుబ్బారెడ్డి, గోపవరం వెంకటసుబ్బారెడ్డి, గోపవరం రమణారెడ్డి, బత్తలబాలమూర్తి, బత్తల రాజగోపాల్, బత్తల వెంకటేష్, డేరంగుల నారాయణ, డేరంగుల వెంకటేష్ పాటు 10 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి నల్లేరు విశ్వనాథరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ దావీదు, ఎంపీటీసీ రామకోటి పాల్గొన్నారు.

విశ్వనాథరెడ్డి సమక్షంలో చేరికలు

పోరుమామిళ్ల: టీడీపీ నాయకులు ఎంబడి సింగరయ్య శనివారం తన అనుచరులతో వైఎస్సార్‌సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సింగరయ్య ,జయరాం ప్రసాద్, మురళీకృష్ణ, రాజశేఖర్, వెంకట కల్యాణ్, రామయ్య, చిన్న రామయ్య, ముండ్లపాటి జయరాజ్, సగిలి గురప్ప, బాలస్వామి, ఓబులేసు, నరేష్‌కు కండువాలు కప్పి పార్టీలోకి విశ్వనాథరెడ్డి ఆహ్వానించారు.

ఎమ్మెల్సీ సమక్షంలో చేరికలు

బి. కోడూరు మండలం సిరిగిరిపల్లెకు చెందిన రామ లక్ష్మణరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఐదు కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. పోరుమామిళ్ల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఆదిత్యారెడ్డి సమక్షంలో గంగిపోగు గురయ్య, చిన్న సుబ్బయ్య, ఎర్రబెల్లి సుబ్బయ్య, నరసింహులు, పుల్లయ్య పార్టీలో చేరారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి

గోపవరం : ప్రతిఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి కోరారు. శనివారం మండల వ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు ఈవీఎంలో ఏ విధంగా ఓటు వేయాలో ఈవీఎం నమూనా ద్వారా ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరోసారి వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించి జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు.

ఇంటింటి ప్రచారంలో ఆదిత్యారెడ్డి దంపతులు


పోరుమామిళ్ల: ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ యువనాయకులు ఆదిత్యారెడ్డి దంపతులు

పోరుమామిళ్ల: వైఎస్సార్‌సీపీ బద్వేలు యువనేత డీసీ ఆదిత్యారెడ్డి శనివారం తన సతీమణి సాహితీరెడ్డితో కలసి రాజాసాహెబ్‌పేటలో గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని, ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలను గెలిపించాలని కోరారు. సర్పంచులు కల్లూరి రమణారెడ్డి, జనార్దనరెడ్డి, ఉపసర్పంచ్ రవిచంద్రారెడ్డి, నాయకులు గాజులపల్లె రవి చంద్రారెడ్డి, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేను గెలిపించండి

బద్వేలు అర్బన్ : పట్టణంలోని 34వ వార్డులోని గూడెం గ్రామంలో కుడా చైర్మన్ గురుమోహన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి వైఎస్‌అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనిఫెస్టోలో హామీల్లో 99 శాతం హామీలు అమలు చేసి ప్రజారంజక పాలన సాగించిన జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఇన్‌చార్జిలు, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.


బద్వేలు అర్బన్ : ప్రచారం నిర్వహిస్తున్న కుడా చైర్మన్ గురుమోహన్

జగనన్న గెలిస్తేనే రాష్ట్రం అభివృద్ధి

చాపాడు: జగనన్నను మళ్లీ గెలిస్తే రాష్ట్రం బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై లాగా అభివృద్ధి చెందుతుందని సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు అన్నారు. మండలంలోని చియ్యపాడుకు చెందిన వివిధ ప్రాంతాలలో పని చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు శనివారం వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు మాజీ జెడ్పీటీసీ బాలనరసింహారెడ్డి, పీవీ రమణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రచారంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా రఘురామిరెడ్డి, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. చియ్యపాడు దళితవాడలోని రామాలయ నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ తరపున రూ.8 లక్షలు విరాళం ఇస్తున్నట్లు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


చియ్యపాడులో ప్రచారం చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

ప్రశాంత పోలింగ్‌కు సహకరించండి

మైదుకూరు : నియోజకవర్గంలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా జరిగేందుకు అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు సహకరించాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.చంద్రమోహన్ కోరారు. శనివారం ఆయన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో డీఎస్పీ టి.వెంకటేశులు పాల్గొన్నారు.

చాపాడు : సార్వత్రిక ఎన్నికల కోసం పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసేందుకు స్థానిక సీబీఐటీలో ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ విజయరామరాజు పర్యవేక్షణలో నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్ నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలకు సిబ్బందిని నియమించి, ఈవీఎంలు, వీవీ ప్యాట్లు, ఇతర సామాగ్రి అందజేయనున్నారు.



